# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 02 | సంచిక: 60 | పేజీలు: 4 | వెల: 4/- | ఆదివారం ● 22, సెప్టెంబర్ 2024 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## ఢిల్లీ సిఎంగా అతిశీ ప్రమాణం

న్యూఢిల్లీ,సెప్టెంబర్21(నమస్తే ఉదయం): దేశ రాజధాని ఢిల్లీ నూతన ముఖ్యమంత్రిగా అతిశీ శనివారం సాయంత్రం ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లో నిరాడంబరంగా ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా ఆమెతో ప్రమాణం చేయించారు. దేశ రాజధానికి 8వ యువ ముఖ్యమంత్రి ఆమెనే కావడం విశేషం. అతిషితోపాటు కేబినెట్‌లో కొత్త ముఖాలకు చోటిచ్చారు. నూతన మంత్రులుగా సౌరభ్ భరద్వాజ్, కైలాష్ గహ్లోత్, గోపాల్ రాయ్, ఇమ్రాన్ హుస్సేన్, ముఖేష్ అహ్లావత్ కూడా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ఆప్ అధినేత, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోదియా, ఆప్ నేతలు హాజరయ్యారు. షీలాదీక్షిఅత్, సుష్మాస్వరాజ్ తరవాత అతిషి ఢిల్లీ మూడో ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు.



## 8,888 కోట్ల రూపాయల

# అమృత్ టెండర్ల కుంభకోణం

### సొంత బావమరిది కంపెనీకి టెండర్లు కట్టబెట్టిన సిఎం

### బిజెపి ప్రభుత్వం విచారణ జరపాలని కెటిఆర్ డిమాండ్

హైదరాబాద్, సెప్టెంబర్21(నమస్తే ఉదయం): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో పురపాలికల్లో ప్రజల దాహార్తిని తీర్చేందుకు రూపొందించిన అమృత్ పథకంలో సీఎం రేవంత్‌రెడ్డి కుటుంబ సభ్యులు అవినీతి చేశారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. సీఎం తన అధికారాన్ని ఉపయోగించి బావమరిదికి పనులు అప్పగించారని ఆరోపించారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి బావమరిది కంపెనీకి రూ.1,137 కోట్ల పనులు అప్పగించారు. రూ.2 కోట్ల లాభం ఉన్న కంపెనీ రూ.1000 కోట్ల విలువైన పనులు చేస్తుందా? అమృత్ పథకంలో జరిగిన టెండర్ల వివరాలను ప్రభుత్వం బయటపెట్టడం లేదు. టెండర్లపై కేంద్రం విచారణ జరిపించాలి. ఇప్పటి వరకు జరిగిన అమృత్ పథకం టెండర్లను రద్దు చేయాలి. ఈ టెండర్ల అవినీతిపై కేంద్రానికి లేఖ రాశాం. ప్రభుత్వం చేసిన అక్రమాలన్నీ బయటపెడతాం అని కేటీఆర్ అన్నారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి అవినీతి కుటుంబ కథాచిత్రం నడుస్తోందని కేటీఆర్ విమర్శించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి చేసిన 8,888 కోట్ల రూపాయల అమృత్ టెండర్ల కుంభకోణం గురించి సాక్ష్యాలతో సహా బయటపెట్టారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే.. ఫిబ్రవరి మొదటి వారంలో 8,888 కోట్ల రూపాయల భారీ అవినీతికి సీఎం రేవంత్ రెడ్డి తెరలేపారని కేటీఆర్ విమర్శించారు. తాను బాధ్యతలు నిర్వహిస్తున్న పురపాలక శాఖ కేంద్రంగా రేవంత్ రెడ్డి ఈ కుంభకోణాన్ని చేశారని అన్నారు. ఈ భారీ కుంభకోణంతో రేవంత్ రెడ్డి పదవీ కోల్పోయే అవకాశం ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి బావమరిది సూదిని సృజన్ రెడ్డి కంపెనీకి అర్హతలు లేకపోయినా వేల కోట్ల రూపాయల పనులను కట్టబెట్టారని విమర్శించారు. ఇండియన్ హ్యూమ్ పైప్ అనే కంపెనీని పిలిపించి బెదిరించి, ఆ కంపెనీ పేరుతో టెండర్లను కట్టబెట్టారని తెలిపారు. పేరుకే ఇండియన్ హ్యూమ్ పైప్ కంపెనీ అయినా రేవంత్ రెడ్డి బావమరిది కోసం ఈ టెండర్లను కట్టబెట్టారని కేటీఆర్ అన్నారు. ఇందులో టెండర్ దక్కించుకున్న ఇండియన్ హ్యూమ్ పైప్ కంపెనీతో రేవంత్ రెడ్డి బావమరిది జాయింట్ వెంచర్ పేరుతో డ్రామాకు తెరలేపారని తెలిపారు. 1,137 కోట్ల రూపాయల కాంట్రాక్టు గెలుచుకున్న తర్వాత ఆ కంపెనీ 20 శాతం పని చేస్తుందని, రేవంత్ రెడ్డి బావమరిది 80 శాతం



వెయ్యి కోట్ల పని చేస్తుందని అంటున్నారని పేర్కొన్నారు. ఐహెచ్‌పీ అనే కంపెనీ ఈ మేరకు సెబీకి సమాచారం ఇచ్చిందని అన్నారు. ఈ కంపెనీని శిఖండి సంస్థగా అడ్డుపెట్టుకొని అనుముల రేవంత్ రెడ్డి, సూదిని సృజన్ రెడ్డి ప్రజాధనాన్ని కొల్లగొడుతున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి స్వయంగా అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి ఈ కాంట్రాక్టులు కట్టబెట్టారని అన్నారు. ముఖ్యమంత్రి బాధ్యతలు నిర్వహిస్తున్న పురపాలక శాఖ కేంద్రంగా ఈ భారీ అవినీతికి తెరలేపారని కేటీఆర్ అన్నారు. ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ చట్టం, అవినీతి నిరోధక చట్టం 7, 11, 13 నిబంధనల మేరకు రేవంత్ రెడ్డి విచారణను ఎదుర్కోనాల్సి ఉంటుందని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి పదవి కోల్పోతారని అన్నారు. తన కుటుంబ సభ్యులకు లబ్ది చేకూరిస్తే, ఆశ్రితపక్షపాతం చూపిస్తే ఈ చట్టం ప్రకారం శిక్షార్హులేనని స్పష్టం చేశారు. ఇవే చట్టాల కింద సోనియా గాంధీ తన పదవిని కోల్పోయిందని గుర్తుచేశారు. 2006లో సోనియా గాంధీ నేషనల్ అడ్వైజరీ కౌన్సిల్ చైర్‌పర్సన్‌గా పదవిలో ఉన్నందుకు ఈ చట్టం ప్రకారం తన పదవిని కోల్పోయిందని తెలిపారు. కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి యడ్యూరప్ప కూడా అక్రమ మైనింగ్ అనుమతులు తన కుటుంబ సభ్యులకు ఇచ్చినందుకు తన పదవి కోల్పోయారని గుర్తుచేశారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి 2011లో అశోక్ చవన్ ఆదర్శ కుంభకోణంలో తన పదవి కోల్పోయారని అన్నారు. ఇండియన్ హ్యూమ్ పైప్ కంపెనీ స్టాక్ ఎక్స్ఛేంజీలకు సమాచారం ఇవ్వాల్సిన గత్యంతరం వలన ముఖ్యమంత్రి బావమరిది సృజన్ రెడ్డికి దక్కిన వందల కోట్ల రూపాయల టెండర్ బయటకు వచ్చిందని తెలిపారు. వీటికి సంబంధించిన ఒక్క జీవో కూడా ప్రభుత్వం వెబ్‌సైట్‌లో పెట్టడం లేదని అన్నారు. టెండర్ల తాలూకు పూర్తి సమాచారాన్ని ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి చేస్తున్న అనేక కుంభకోణాలకు సంబంధించిన వివరాలను ప్రజల ముందు వరుసగా ఉంచుతామని కేటీఆర్ తెలిపారు. కొడంగల్ ఎత్తిపోతల పథకం, ఫోర్ బ్రదర్స్ సిటీ వంటి కుంభకోణాలను ప్రజల ముందు ఉంచుతామని అన్నారు. బావమరిదికి అమృతం పంచుతూ తెలంగాణ ప్రజలకు విషాన్ని పంచుతున్న రేవంత్ రెడ్డిని ప్రజల ముందు ఎండగడతామని స్పష్టం చేశారు. అమృత్ పథకం అనేది కేంద్ర ప్రభుత్వ పథకమని.. అందుకే ఈ టెండర్లలో జరిగిన అభివృద్ధి అక్రమాలపై నిన్న కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రులకు లేఖ రాశామని తెలిపారు. ఈ టెండర్లలో జరిగిన అక్రమాలను తేల్చాలని కోరామని అన్నారు.

రాష్ట్రంలో బీజేపీకి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది ఎంపీలు ఉన్న కేంద్ర ప్రభుత్వ అమృత్ పథకంలో జరిగిన అవినీతిపై ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్‌తో బీజేపీ కుమ్మక్కు కాకపోతే పూర్తిస్థాయి ఎంక్వైరీకి కేంద్రం ఆదేశించాలని డిమాండ్ చేశారు.

అమృత్ టెండర్లను వెంటనే రద్దు చేయాలని అన్నారు. ఈ విషయంలో బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే కేంద్రం పరిధిలోని ఈ పథకంలో జరుగుతున్నఅవినీతిపై వెంటనే విచారణకు ఆదేశించాల న్నారు. లేదంటే రేవంత్ రెడ్డికి, కేంద్రంలోని బీజేపీ నేతలకు అవినీతితో సంబంధం ఉందని అనుకోవాల్సి వస్తుందని చెప్పారు.



# సామాన్య ప్రజలు సంతోషపడేలా పని చేయాలి

- రెవెన్యూ వ్యవస్థలో మార్పు రావాలి
- ప్రభుత్వ భూములను పరిరక్షించాలి
- ప్రతి గ్రామానికి రెవెన్యూ అధికారి
- రెవెన్యూ సంఘాల సమావేశంలో రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్,సెప్టెంబర్21(నమస్తే ఉదయం): ప్రజాపాలనలో ప్రజలు కేంద్ర బిందువుగా తమ ప్రభుత్వ నిర్ణయాలు, ఆలోచనలు ఉంటాయని వాటిని దృష్టిలో పెట్టుకుని సామాన్య ప్రజలు సంతోషపడేలా రెవెన్యూ శాఖలోని అధికారులు, సిబ్బంది సమిష్టిగా చిత్తశుద్ధితో పని చేయాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రెవెన్యూ శాఖలోని ఐదు సంఘాలతో శనివారం నాడు సచివాలయంలో మంత్రి సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ "మీ పని తీరు మరింత మెరుగు పడాలి. గతంలో పని చేసిన విధానం వేరు, ఇప్పుడు వేరు. ఏమైనా ఉంటే పాత వాసనలు పక్కకు పెట్టండి. నిజాయితీ, నిబద్ధతతో పారదర్శకంగా పనిచేయండి.

రెవెన్యూ యంత్రాంగం పాజిటివ్ దృక్పథంతో పని చేస్తూ ప్రజల్లో ఒక నమ్మకాన్ని కల్పించాలి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలి. మాది ఎంప్లాయిస్ ఫ్రెండ్లీ ప్రభుత్వం. ఎవరిమీద వ్యక్తిగత కోపాలు లేవు. మా తపన అంతా ఈ పేద ప్రజానీకానికి మేలు చేయాలన్నదే. రాబోయే రోజుల్లో రెవెన్యూ వ్యవస్థలో స్పష్టమైన మార్పు కనిపించాలి.

ప్రభుత్వానికి రావలసిన ప్రతి రూపాయి రావాల్సిందే, ప్రతి అంగుళం రావాల్సిందే, గజం భూమి కూడా కబ్జాకు గురి కావొద్దు. ప్రభుత్వ భూములను కాపాడే విషయంలో ఏ మాత్రం రాజీ పడకుండా న్యాయపరంగా గట్టిగా వ్యవహరించాలి. ఈ విషయంలో సరైన సూచనలు, సలహాలు ఇవ్వడానికి వీలుగా సచివాలయంలోని రెవెన్యూ ముఖ్య కార్యదర్శి కార్యాలయంలో ప్రత్యేకంగా లీగల్ సెల్ ను ఏర్పాటు చేస్తాం.

గత ప్రభుత్వం తగిన ప్రత్యామ్నాయాలు సూచించకుండా వీఆర్‌ఓ, వీఏఓ వ్యవస్థను రద్దు చేయడం వల్ల, గ్రామీణ ప్రాంతాలలో రెవెన్యూ వ్యవస్థ లేకుండా పోయిందని, ప్రతి గ్రామానికి ఒక రెవెన్యూ అధికారి ఉండేలా రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరిస్తాం.

## రుణానికి 'మాఫీ' లేదు..

# రైతుకు 'భరోసా' లేదు

### ఇది ప్రజా పాలన కాదు .. పడకేసిన పాలన

### కౌలురైతుకు భరోసా ఇవ్వనందుకు క్షమాపణలు చెప్పాలి

### ఏ రంగంలోనూ ఒక గణనీయమైన మార్పు లేని పాలన

### కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీమంత్రి నిరంజన్ రెడ్డి విమర్శలు

హైదరాబాద్,సెప్టెంబర్21(నమస్తే ఉదయం): ఇది ప్రజా పాలన కాదు .. పడకేసిన పాలన అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి విమర్శించారు. రుణానికి 'మాఫీ' లేదు.. రైతుకు 'భరోసా' లేదు అని అన్నారు. రుణమాఫీ ఒక మాయ.. రైతుభరోసా ఒక భ్రమ అని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో పాలన గాడి తప్పిందని అన్నారు. రాష్ట్రంలో రూ.2 లక్షల రుణం మాఫీ అయిన ఒక్క రైతును చూపించాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. రైతుబంధు ఎగ్గొట్టి రుణమాఫీకి మళ్లించారని.. ఇప్పుడు రైతుభరోసా పది ఎకరాల వరకే అంటున్నారని నిరంజన్ రెడ్డి అన్నారు. కౌలురైతులకు రైతుభరోసా ఇవ్వమని అంటున్న కాంగ్రెస్ సర్కార్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. 10 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.80 వేల కోట్లు అప్పుచేసినా ఏ రంగంలోనూ ఒక గణనీయమైన మార్పు లేదని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. కేసీఆర్ పాలనలో అప్పులు చేసి అనేక రంగాల్లో సమూల మార్పులకు బాటలు వేశామని తెలిపారు. అదే కాంగ్రెస్ ప్రభుత్వం అప్పులు చేసి ఏం చేశారో తెలియదు. కానీ రుణమాఫీ మాత్రం చేయలేదని విమర్శించారు. మొదట రూ.49 వేల కోట్లు రుణమాఫీకి అంచనా వేశారని .. ఆ తర్వాత రేవంత్ రూ.41 వేల కోట్లు రుణమాఫీ చేస్తామని ప్రకటించారని.. అదేబడ్జెట్‌లో రూ.26 వేల కోట్లుగా చెప్పారని.. చివరికి రూ.17 వేల కోట్లు మాఫీ చేసి అయిపోయిందని చెబుతున్నారని అన్నారు.రైతుభరోసా ఎగ్గొట్టారు .. పంట కాలం పూర్తవుతున్నా రైతుకు పెట్టుబడి సాయం అందించలేదని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మండిపడ్డారు. వరంగల్ డిక్లరేషన్‌లో రూ.2 లక్షల రుణమాఫీ, రైతుభరోసా, పంటల బీమా, పసుపు బోర్డు, చక్కెర ఫ్యాక్టరీ తెరిపిస్తామఅని గొప్పలు చెప్పారని .. కానీ ఒక్క అడుగు ముందుకు పడలేదని అన్నారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన మూలంగా బీమా కంపెనీలకు లాభం తప్ప రైతులకు ప్రయోజనం ఉండదని చెప్పామని .. కేంద్రమే ఒక కొత్త పథకం తేవాలని అనేకమార్లు విజ్ఞప్తి చేశామని గుర్తు చేశారు. బీమా కంపెనీలు తమ లాభం తప్ప రైతుల లాభం కోసం పనిచేయవని చెప్పామని.. కానీ కాంగ్రెస్ పార్టీ మాత్రం బీమా గురించి గొప్పలు చెబుతున్నారని అన్నారు. రైతులకు ఏదో చేయాలన్న ఆలోచనతో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల ఉన్నప్పటికీ.. ఆయన సూచనలు ఆమోదించే స్థితిలో సీఎం రేవంత్ రెడ్డి లేరని నిరంజన్ రెడ్డి అన్నారు. రైతుభరోసా రైతుకు, కౌలురైతుకు ఇస్తామని కాంగ్రెస్ చెప్పిందని.. కానీ రైతుభరోసా ఎవరు తీసుకుంటారో రైతు, కౌలురైతు తేల్చుకోవాలని కొద్ది రోజుల క్రితం వ్యవసాయ మంత్రి చావు కబురు చల్లగా చెప్పారని విమర్శించారు. తెలంగాణలో కౌలురైతు విధానం, ఆంధ్రాలో కౌలు విధానం వేర్వేరుగా ఉంటాయని కేసీఆర్ శాసనసభలో పలుమార్లు చెప్పిన విషయాన్ని నిరంజన్ రెడ్డి ఈ సందర్భగా గుర్తుచేశారు. తెలంగాణలో ఏటా పాలుకు ఇచ్చే విధానం ఉంటుందని.. ఆంధ్రాలో



కౌలుకు ఇచ్చే విధానం ఉంటుందని చెప్పామన్నారు. కొందరు ఆంధ్రా నేతల చేతుల్లో ఉన్న రైతు సంఘాలు ఈ వాదన తెచ్చాయి .. దానిని కాంగ్రెస్ అందుకుని కౌలు రైతులకు రైతుభరోసా అని బురిడీ కొట్టించిందన్నారు. ఇప్పుడు అసలు విషయం బయటపెట్టి ముసుగు తొలగించిందని చెప్పారు. రూ.80 వేల కోట్లు అప్పు చేసినా రైతుభరోసా, రూ.2500 తులం బంగారం, కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, విద్యార్థులకు అల్పాహారం అన్నీ మాయమయ్యాయని విమర్శించారు.

విజయ డైరీ రైతులకు మూడు నెలలుగా బిల్లులు ఇవ్వడం లేదని నిరంజన్ రెడ్డి అన్నారు. రైతు ఈ దేశ సౌభాగ్యం .. అలాంటి రైతులను రో÷-డదెక్కించారని అన్నారు. విజయ డైరీ ప్రభుత్వ డైరీ .. కేసీఆర్ హయాంలో లాభాలు ఎలా వచ్చాయి? ఇప్పుడెలా నష్టాలు వస్తున్నాయని ప్రశ్నించారు. హెరిటేజ్‌కు లాభాలు ఎలా వస్తాయి? విజయ డైరీ ఎలా నష్టపోతుందని నిలదీశారు. పాలరైతులను హెరిటేజ్ వైపు మళ్లించేందుకు కుట్ర జరుగుతుందని ఆరోపించారు. రూ.204 కోట్లతో హెరిటేజ్ తెలంగాణలో పెట్టుబడులు పెడుతుందని అన్నారు. పాలరైతులు రో÷-డదెక్కితే ఒక్క మంత్రి కూడా ఎందుకు మాట్లాడటం లేదని నిరంజన్ రెడ్డి నిలదీశారు. అంత తీరిక లేదా అని ప్రశ్నించారు. లొసుగులు ఎత్తిచూపుతున్న ప్రతిపక్షాల మీద వ్యక్తిగత దూషణలు చేస్తున్నారని నిరంజన్ రెడ్డి మండిపడ్డారు.

విపక్షాలు అధికార పార్టీ మీద ఆరోపణలు చేస్తే వివరణ ఇస్తాయని.. కానీ విచిత్రంగా తెలంగాణలో అధికార పార్టీ నేతలు విపక్షాల మీద దాడి చేస్తున్నారని విమర్శించారు. ఎదుటి వారికి గౌరవం ఇస్తేనే తిరిగి గౌరవం లభిస్తుందని హితవు పలికారు. విచిత్రంగా సీఎం ఇక్కడ నేను తిడతాను గానీ మీరు నా సీటుకు గౌరవం ఇవ్వాలని అంటున్నారని మండిపడ్డారు.కాంగ్రెస్ వస్తే రైతుబంధు ఇవ్వలేదని మేం చెప్పిన మాటలే నిజమయ్యాయని నిరంజన్ రెడ్డి అన్నారు.

# మార్కెట్ అవసరాలకు అనుగుణంగా స్కిల్స్



### ఐటిఐల్లో సిలబస్ మార్పులు చేయాలి

### అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ సూచన

హైదరాబాద్,సెప్టెంబర్21(నమస్తే ఉదయం): మార్కెట్ అవసరాలకు అనుగుణమైన కోర్సులను ఐటీఐ ప్రారంభించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కోర్సులకు అవసరమైన సిలబస్ రూపకల్పనకు కమిటీని నియమించి, నిపుణులు, విద్యావేత్తలు సలహాలు, సూచనలు స్వీకరించాలని ఆదేశించారు. సచివాలయంలో కార్మిక, ఉపాధి క ల్పన శాఖ అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న ప్రతి ఐటీఐ కళాశాలలకు ప్రిన్సిపాళ్లు ఉండేలా చూడాలని, శిక్షణ తీసుకుంటున్న వారికి సమగ్రమైన శిక్షణ అందేలా జాగ్రత్తపడాలని సూచించారు. ఐటీఐ కళాశాలల పర్యవేక్షణ, తనిఖీలు చేపట్టాలని సీఎం అధికారులను ఆదేశించారు. పాలిటెక్నిక్ కళాశాలల్లోనూ కొత్త ఏటీసీలను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని చెప్పారు. ఐటీఐ, ఏటీసీలేని అసెంబ్లీ సెగ్మెంట్లను గుర్తించి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నగరం మినహా 100 నియోజకవర్గాల్లో ఐటీఐ, ఏటీసీలు ఉండేలా కార్యాచరణ రూపొందించాలన్నారు. వృత్తి నైపుణ్యం అందించే ఐటీఐ, ఏటీసీ, పాలిటెక్నిక్ కళాశాలలను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి తెచ్చేలా విధి విధానాలు రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

# ఇది హిందువుల మనోభావాలను దెబ్బతీయడమే

- జంతువుల కొవ్వులను, చేపనూనెలను వినియోగించడం క్షమించరాని నేరం
- లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందన్న సమాచారంపై కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి దిగ్భ్రాంతి

హైదరాబాద్,సెప్టెంబర్21(నమస్తే ఉదయం): కలియుగ ప్రత్యక్ష దైవం, ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తుల కొంగు బంగారం తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందన్న సమాచారం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించింది. ఏటా కోట్ల మంది దర్శించుకునే తిరుపతి వెంకన్న లడ్డూ ప్రసాదాన్ని అపవిత్రం చేయడం అనేది ప్రజల విశ్వాసానికి తూట్లు పొడవడమే.

హిందువుల, ముఖ్యంగా శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బతీయడమే. ఇది క్షమార్హం ఎంత మాత్రం కాదు. కోట్లాది మంది మనోభావాలను దెబ్బతీసిన నేరస్థులకు తగిన శిక్ష పడాలి. ఈ దిశగా పోలీసు యంత్రాంగం, దర్యాప్తు సంస్థలు ముందుకు వెళ్తున్నాయని ఆశిస్తున్నాను.

తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా, దేశవిదేశాల నుంచి నిత్యం లక్షలాది భక్తులు తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటారు. పరమ పవిత్రమైన, ఎంతో ప్రశస్తమైన లడ్డూ ప్రసాదాన్ని సేవిస్తారు. అప్పుడే తమ దైవ దర్శనం పూర్తయిందని భక్తులు భావిస్తారు. ఇంత పవిత్రంగా భావించే ఈ లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వులను, చేపనూనెలను వినియోగించడం క్షమించరాని నేరం. ఇలాంటి దురాగతానికి బాధ్యులైన వారందరినీ గుర్తించి, తగిన శిక్ష పడేలా చేయాలి. భవిష్యత్తులోనూ ఇలాంటి ఘటనలేవీ పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలి. దీంతో పాటు తిరుపతిలో అన్యమత ప్రచారం, తిరుమల కొండపైకి మద్యం, మాంసాహారాన్ని తీసుకెళ్లడం, టీటీడీలో అవినీతి అక్రమాలు గత కొన్నేళ్లుగా పతాక శీర్షికలవుతున్నాయి.

సనాతన ధర్మాన్ని, హిందూ ధార్మిక విశ్వాసాలను దెబ్బతీసే కుట్ర



గతంలో జరిగిన నేపథ్యంలో వీటన్నింటిపై సమగ్ర దర్యాప్తు జరిపించి, బాధ్యులను శిక్షించి, తిరుమల పవిత్రతను కాపాడే, భక్తుల మనోభావాలను పరిరక్షించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

కోట్లాది భక్తుల మనోభావాలతో ముడిపడిన ఈ అంశాన్ని సంచలనాత్మకంగా మార్చవద్దని రాజకీయ పార్టీలకు, ధార్మిక సంస్థలకు విజ్ఞప్తి చేస్తున్నాను. పదేపదే తిరుమల లడ్డూ ప్రసాదం అపవిత్రమైందన్న వార్తలు భక్తుల నమ్మకం, విశ్వాసం సడలే ప్రమాదం ఉంది. ఈ విషయంలో బాధ్యతతో వ్యవహరించి సంయమనం పాటించాలి. ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి నిత్యం వెంకటేశ్వర స్వామిని దర్శించుకునే లక్షలాది భక్తుల విశ్వాసాన్ని నిలబెట్టేందుకు, వారి మనోభావాలను పరిరక్షించేందుకు కృషి చేయాలి.



పత్తి పంటలో పనిచేస్తున్న బాలికలతో మాట్లాడుతున్న గట్టు స్పెషల్ ఆపీసర్ డాక్టర్ ప్రియాంక

# పోలంబాట పట్టిన మండల స్పెషల్ ఆఫిసర్

### పత్తి చేను వద్దు.... చదువే సంస్కారం

### గట్టు స్పెషల్ ఆపీసర్ డాక్టర్ ప్రియాంక

**గద్వాల(గట్టు), సెప్టెంబర్ 21(నమస్తే ఉదయం):**
మండల పరిధిలోని ఆలూరు గ్రామంలో శనివారం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు నాగరాజు ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాని నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ గట్టు మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ ప్రియాంక పాల్గొని విద్యార్థులకు స్ఫూర్తిదాయకమైనటువంటి పలు అంశాలు వివరించారు. గట్టు మండల ఎంపీడీఓ చెన్నయ్య, తహసిల్దార్ సరిత రాణి, విద్యాశాఖ అదికారి నరసింహులు విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ వల్ల జరుగుతున్న నష్టాలు ఆడపిల్లలపై జరుగుతున్న అత్యాచారాలు మొదలుగా అంశాలపై పలు షార్ట్ ఫిలిమ్స్ డిజిటల్ ద్వారా చూయించి వాటిని పూర్తిగా క్షుణ్ణంగా వివరించారు. సమావేశపు అనంతరం జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి ప్రియాంక కు గట్టు తహసీల్దారు ఎంపీడీవో, ఎంఈఓకు సన్మానం చేశారు. విద్యార్థులకు రెండవ జత ఏకరూప దస్తులను విద్యార్థులకు ఆందాజేశారు. పత్తి పొలాలు సందర్శించి పొలంలో పనిచేస్తున్న విద్యార్థులను బడికి రావాల్సిందిగా స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ ప్రియాంక కోరాదు. చదువు వలనే కుటుంబానికి సంస్కారం ఏర్పాడి బతుకులు మారుతాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏ.ఏ.పీ.సి చైర్మన్ లక్ష్మీ, కార్యదర్శి, అంగన్వాడీ టీచర్లు, ఉపాధ్యాయులు నారాయణ రాజేష్ కుమార్, శ్రీ కాంత్ సమాఖ్య సభ్యులు సుజాత లక్మి, శ్రీలేఖ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా పాగుంట శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారికి 101 కొబ్బరికాయలు సమర్పించిన మండల నాయకులు

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 21(నమస్తే ఉదయం):**
గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా శనివారం పాగుంట శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారికి మండల కాంగ్రెస్ నాయకులు వెంకటాపురం గోపి 101 కొబ్బరికాయలు సమర్పించారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి రెండో సారిగా ఎమ్మెల్యే గెలుపొందిన సందర్భంగా గతంలో కూడా 101 కొబ్బరికాయలు కొడతానని మొక్కుకున్ని స్వామి



వారికి సమర్పించారు. అంతకుముందు గద్వాల ఎమ్మెల్యే పుట్టిన రోజు సందర్భంగా ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ కుర్వ నల్ల హనుమంతు, మాజీ జెడ్పీటిసి రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, మండల నాయకులు ఉరుకుందు, టీచర్ గోవింద్, వెంకటపురం గోపి, యుగంధర్ ఆంజనేయులు, శేఖర్ రెడ్డి, తిక్కన్న, గోపాల్ యాదవ్, చిన్న శేఖర్ రెడ్డి, మల్లేష్ గౌడ్, పైటాల నర్సింహులు, గోవిందు రెడ్డి, హరిప్రసాద్ గౌడ్, డి.వీరన్న, అర్. వీరన్న తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ బీసీ ప్రముఖులతో

## ఎంపీ వద్దిరాజు భేటీ

**హైదరాబాద్, సెప్టెంబర్ 21(నమస్తే ఉదయం):**
తెలంగాణ భవన్‌లో శనివారం భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)కి చెందిన బీసీ ప్రముఖుల సమావేశం జరిగింది. బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర బీసీ ప్రముఖులతో సమావేశమయ్యారు. ఈ సమావేశానికి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్,ప్రతిపక్ష నాయకుడు సిరికొండ మధుసూదనాచారి,మాజీ మంత్రి వీ.శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్,



ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్,మాజీ ఎమ్మెల్యేలు జాజాల సురేందర్, నోముల భగత్,బొల్లం మల్లయ్య యాదవ్,బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ దాసోజు శ్రావణ్ కుమార్, జూలూరు గౌరీశంకర్, డాక్టర్ చిరుమళ్ల రాకేష్, ఆంజనేయులు గౌడ్,గెల్లు శ్రీనివాస్ యాదవ్,ఉపేంద్రాచారి, దూదిమెట్ల బాలరాజ్ యాదవ్, ఆలకుంట హరి, గోసుల శ్రీనివాస్ యాదవ్ తదితరులు హాజరయ్యారు. అంతకుముందు ఎంపీ వద్దిరాజు శాసనమండలిలో ప్రతిపక్ష నాయకుడు సిరికొండ,మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డిలతో కలిసి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావుతో సమావేశమై సమకాలీన రాజకీయాలపై చర్చించారు.



వద్దెర బస్తి ఆదర్శనగర్‌లో అలంకరణప్రాయంగా పడి ఉన్న శివరాజ్ పైపులు



ఇళ్ల మధ్య నిలిచిన డ్రైనేజీ నీళ్లు

# మురికి కూపంగా తయారైన నర్సాబాయ్ కుంట

- పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు
- దోమల బారిన ప్రజలు
- ప్రజా సమస్యలను విస్మరిస్తున్న ప్రజాప్రతినిధులు: మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 21(నమస్తే ఉదయం):**
రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ నర్సాబాయ్ కుంట మురికి కూపంగా తయారు కావడంతో స్థానిక ప్రజలు దుర్వాసన భరించలేక దోమల బెడదతో ఇబ్బందులకు గురవుతున్నారు.

మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌ని పట్టించుకోని ప్రజా ప్రతినిధులు సమస్యల తో కొట్టుకుంటాడుతున్నారు. బస్తీ ప్రజలు సమస్యలు పరిష్కరించాల్సిన అధికారులు ఈ సమస్య మాకు రాదు అంటే మాకు రాదు అని సమాధానం ఇస్తున్నారు .ఎవరికి చెప్పాలో తెలియక ప్రజలు నానా నరకయాత్రలు అనుభవిస్తున్నారు. ప్రజలకు సేవ చేయటానికి ఓట్లు వేయించుకోవడం ఉన్న దృష్టి ప్రజాప్రతినిధులకు లేకపోవడంతో ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారు. సమస్యలను పరిష్కరించాల్సిన ప్రజాప్రతినిధులు వర్గబేదాలతో తలలు పట్టుకుంటున్న అధికారులు నర్స బాయ్ కుంట సమీ పంలో ప్రాథమిక పాఠశాలకు కూతవేటు దూరంలో మురికి గుంట దాదాపుగా పది సంవత్సరాల నుండి మురికి నీరు ఏరులై పారుతున్న ఎవరికి పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. నాయకులు, అధికారులు రావడం దాన్ని మేము సరి చేస్తామని చెప్పడం తూతూ మంత్రంగా క్లీన్ చేసి చేతులు దులుపుకొని

వెళ్లు ఉన్న అధికారులు ఇంతవరకు శాశ్విత పరిష్కారం జరగలేదు. వర్షాకాలం వచ్చిందంటే ఆ మురికికుంట నిండి ఇండ్లలోకి మోకాళ్ళ ఎత్తు నీళ్లలోనే అక్కడ ఉన్న వారు అర చేతిలో ప్రాణాలు పెట్టుకుని బతుకుతున్నారు. ఎప్పుడైనా జరగరానిది ఏదైనా జరిగితే ప్రాణ నష్టం జరిగితే దీనికి ఎవరు బాధ్యులు అని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రాథమిక పాఠశాల, ప్రైవేటు పాఠశాలలకు కూతవేటు దూరంలోనే ఈ మురికి గుంట ఉన్నది .పిల్లలు ఆడుకుంటూ వెళ్లి అందులో



మురికి కూపంగా తయారైన నర్సా బాయ్ కుంటను చూపిస్తున్న మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్

పడితే లేదా స్కూల్ వదిలినప్పుడు వాన వచ్చినట్లయితే వారి పరిస్థితి ఏంటి అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రగతి కాలనీ నుండి టాటా నగర్ నుండి మరి మార్కండేయ నగర్ నుండి రామకృష్ణ హిల్స్ నుండి వరద నదిలా పారే వరదకు పెద్దవారికి ఇబ్బంది కలుగుతుంది అలాంటప్పుడు అభం శుభం తెలియని చిన్నారులకు ఏమైనా జరిగితే ఏం సమాధానం చెబుతారు ఏం వెల కడతారు.

ప్రజా ప్రతినిధుల అధికారుల ఆలోచించాలి ఇప్పటికైనా వర్గ బేధాలు పక్కనపెట్టి నర్సా భాయి కుంట సమస్యకు పరిష్కారం చూపాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.మూడు సంవత్సరాల క్రితం వడ్డెర బస్తి (ఆదర్శనగర్) శివరెజ్ లైన్ గురించి రోడ్డు తోవడం జరిగింది కొంత పని చేసి ఇక్కడ అసంపూర్తిగా వదిలేశారు. ఆదర్శనగర్ లో నామమాత్రంగా కొన్ని పైపులు వేసి మిగతా పైపులు ఎగ్జిబిషన్లో అలంకార ప్రయంగా రోడ్లపైనే పైపులను వదిలేశారు. పైప్ లైన్ గురించి తవ్విన రోడ్డుపై కొన్ని వందల వెహికల్స్ డైలీ నడుస్తుంటాయి. తవ్వినచోట ప్యాచ్ వర్క్ చేద్దామన్న ద్యాస కూడా ఎవరికి లేదు. నర్సభాయికుంట సుందరికరణ గురించి కోట్లరూపాలు శాంక్షన్ అయినా పనిఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్టుగానే తయారయింది. ఈ ఒక్క బస్తికి ఇన్ని సమస్యలు ఉంటే మిగతా బస్థిల విషయానికి వస్తే ఏ విధంగా ఉంటుందో అర్థం చేసుకొవాలి. ఇప్పటికైనా సమస్యలపై దృష్టి పెట్టాలని ప్రజా ప్రతినిధులను స్థానిక ప్రజలు కోరుతున్నారు.


ప్రజా ప్రతినిధులు, అధికారులు ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపని పక్షంలో పక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దుర్గానగర్‌లోని జలమండలి కార్యాలయం, జిహెచ్ఎంసి రాజేంద్రనగర్ సర్కిల్ ఆఫీస్‌ని ముట్టడించి పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపడతామని సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్ హెచ్చరిస్తున్నారు.

# సింగరేణి కార్మికులకు తీపి కబురు బదులు చేదు కబురు

- తీపి కబురు అంటూ చేదు కబురు చెప్పారంటూ ముఖ్యమంత్రి రేవంత్ పై ధ్వజం
- కార్మికులకు ఇచ్చే లాభాల్లో కోత విధించడం పట్ల ఆగ్రహం
- మొత్తం 4701 కోట్లలో 33% ను కార్మికులకు బోనస్ గా ప్రకటించాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటితే చేతలు గడప దాటవనే విషయం సింగరేణి కార్మికుల విషయంలో మరోసారి రుజువైంది
- సింగరేణి కార్మికుల బోనస్‌ను బోగస్ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరు పట్ల మాజీ మంత్రి హరీష్ రావు ఫైర్

**హైదరాబాద్, సెప్టెంబర్ 21(నమస్తే ఉదయం):**
దసరా సందర్భంగా సింగరేణి కార్మికులకు తీపి కబురు బదులు చేదు కబురు చెప్పారు.సంస్థ గడించిన లాభాల ఆధారంగా కార్మికులకు ఇచ్చే బోనస్‌ను కూడా బోగస్ చేశారు. లాభాల వాటలో 50% కోత విధిస్తూ, కార్మికులకు చేసిన అన్యాయాన్ని బిఆర్ఎస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం. ఎంతో శ్రమించి సంస్థకు డబుల్ ప్రాఫిట్ చూపించినందుకు డబుల్ వాటా వస్తుందన్న కార్మికుల ఆశలను అడియాశలు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. 2022-23 గత ఆర్థిక సంవ త్సరంలో వచ్చిన లాభాలు రూ.2222 కోట్లు అయితే దీనిలో 32 శాతం అనగా దాదాపు రూ.710 కోట్ల రూపాయలు కార్మికులకు అందించాం.

కానీ ఈ ఏడాది 2023-24కు వచ్చిన లాభాలు రూ.4701 కోట్ల రూపాయలు కాగా ప్రభుత్వం చెప్పిన విధంగా 33 శాతం లాభాలు పంచితే, మొత్తంగా దాదాపు రూ.1550 కోట్ల రూపాయలు కార్మికులకు రావాల్సి ఉంది.కానీ కార్మికులకు ప్రకటించింది కేవలం రూ.796



కోట్లు. అంటే ఇది 16.9 శాతం. కార్మికులకు హక్కుగా రావాల్సిన మిగతా వాటా 754 కోట్లు ఏమైనట్టు?

లాభాలేమో రూ.4,701 కోట్లు చూపించి, కేవలం రూ.2,412 కోట్లలో 33 శాతం బోనస్‌ను ప్రకటించడం ఏమిటి? మిగతా రూ.2,289 కోట్లకు బోనస్‌ను ఎగ్గొట్టడం ఏమిటి? ఆల్‌టైం రికార్డు ఉత్పత్తిని సాధించినా గతం కంటే ఒక్కో కార్మికుడికి అదనంగా ఇచ్చేది రూ.20 వేలేనా? కార్మికులు చేసిన కష్టానికి, ఫలితం ఇవ్వకపోవడం దారుణం.

తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి సింగరేణి సంస్థ లాభాల్లో దూసుకుపోయింది. నష్టాల్లో ఉన్న సింగరేణి సంస్థను లాభాల బటాలో పట్టించారు కార్మికుల కష్టానికి గుర్తింపుగా ఆర్జించిన నికర లాభాల నుంచి కార్మికులకు ప్రతి ఏడాది వాటాను పెంచుతూ వచ్చారు.

సమైక్య రాష్ట్రంలో 2008-09 నుంచి 2010-11 వరకు సింగరేణి లాభాల్లో కార్మికులకు ఇచ్చిన వాటా కేవలం 16 శాతమే. స్వరాష్ట్ర సాధన కోసం ఉద్యమం వెంట నడిచిన సింగరేణి కార్మికుల కష్టాలను దృష్టిలో పెట్టుకుని సీఎం కేసీఆర్ ఎంతో ఉదారతతో వ్యవహరించారు.

రాష్ట్రం ఏర్పడిన తొలి సంవత్సరం (2014-15)లోనే సింగరేణి లాభాల నుంచి కార్మికులకు 21 శాతం వాటాను ప్రకటించారు. 2022-23లో కార్మికులకు సంస్థ లాభాల్లో ఏకంగా 32 శాతం వాటాను ప్రకటించి కార్మికుల కష్టానికి గుర్తింపు, గౌరవం ఇచ్చారు.


కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అందరికీ వెలుగు అందించే కార్మికుల జీవితాల్లో చీకటి నింపే ప్రయత్నం చేస్తుంది. సమైక్య రాష్ట్రంలో కార్మికులకు జరిగిన అన్యాయం కంటే, తీవ్ర అన్యాయం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నది.

ఘనంగా చెప్పుకున్న కాంట్రాక్ట్ కార్మికులకు వాటా విషయంలోనూ ఇదే పరిస్థితి. ఉద్యోగుల సంఖ్యను కుదించి 5వేల బోనస్ కొందరికే పరిమితం చేయడం మరో మోసం.

బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి ఏటా కార్మికులకు చెల్లించినట్లుగానే లాభాల్లో వాటా చెల్లించాలని, మొత్తం 4701 కోట్లలో 33% బోనస్‌గా ప్రకటించాలని బిఆర్ఎస్ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. తెలంగాణ ఉద్యమంలో, తెలంగాణ రాష్ట్ర ప్రగతిలో ఎంతో కీలకంగా ఉన్న సింగరేణి కార్మికులకు అన్యాయం జరిగితే బి ఆర్ ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదు. కార్మికుల పక్షాన పోరాటం చేస్తుంది.

# కేటీఆర్‌పై చట్ట రీత్యా చర్యలు తప్పవు

- సృజన్ రేవంత్ రెడ్డి స్వంత బామ్మర్ది కాదు
- బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఉపేందర్ రెడ్డి అల్లుడు
- పాలమూరు- రంగారెడ్డిలో 2300 కోట్ల పని ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వం కాదా?
- ఆరోపణలు నిరూపిస్తే మంత్రి పదవి రాజీనామా
- లేదంటే కేటిఆర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి
- కేటిఆర్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సవాల్



**హైదరాబాద్, సెప్టెంబర్ 21(నమస్తే ఉదయం):**
కేటిఆర్.. సీఎం రేవంత్‌పై చేసిన ఆరోపణలు అసత్యం. అమృత్ పథకం కింద 8,888 కోట్ల అవినీతి జరిగిందని బురద జల్లుతున్నారు.పిల్లి శాపనార్థాలు మానుకోవాలి. కేటిఆర్‌పై చట్ట రీత్యా చర్యలు తప్పవు. సెప్టెంబర్ 20,2023.. గత ప్రభుత్వం టెండర్లు పిలిచింది నిజం కాదా? నవంబర్ 29, 2023.. తెల్లవారితే పోలింగ్. ఎన్ని కల కోడ్ ఉన్నా.. నాటి 3,515 కోట్ల ప్రైజ్ బిడ్‌లను ఓపెన్ చేసింది. మూడు కంపెనీలకు నాటి ప్రభుత్వం ఇచ్చింది.

పీఎల్ఆర్ , ఏపీ పెద్దిరెడ్డి కంపెనీ. మేఘ- జేవీ గజ కంపెనీలకు ..3.99 శాతం ఎక్సెస్ తో ఇచ్చింది నాటి ప్రభుత్వం. ఆ టెండర్లను పాత ఎస్ఎస్ఆర్ రేట్ల తోనే మా ప్రభుత్వం టెండర్ల పిలిచింది. జేవీ , సోదా కంపెనీ , ఏఎం లకు గతం కంటే 54 కోట్లు తక్కువ టెండర్లు ఇచ్చాం.

సృజన్ .. రేవంత్ రెడ్డి స్వంత బామ్మర్ది కాదు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఉపేందర్ రెడ్డి అల్లుడు సృజన్. పాలమూరు రంగారెడ్డిలో పాకేజీ 7 .. 2300 కోట్ల పని ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వం కాదా? కాంగ్రెస్ నుండి ఉపేందర్ బీఆర్ఎస్ కు వెళ్లినందుకు సృజన్ కు కాంట్రాక్ట్ యిచ్చింది నిజం.

ఏ కంపెనీని బెదిరించలేదు. ప్రభుత్వం, సీఎంపై గుడ్డ కాల్చి మీద వేస్తు న్నారు. మంచిది కాదు. ఆరోపణలు నిరూపిస్తే నేను మంత్రి పదవి రాజీనామా చేస్తా. లేదంటే కేటిఆర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి. రేపు ఎక్కడికి రావాలో. టైమ్ చెప్పు. మీది నిజమైతే అక్కడే నేను రాజీనామా చేస్తా. కేటిఆర్ చెబుతున్న 8,888 కోట్లు పచ్చి అబద్ధం. 3,516 కోట్లు మాత్రమే టెండర్లు ఇస్తే..8,888 కోట్లుగా ప్రచారం చేస్తున్నారు. కేటిఆర్ పగటి కలలు కంటున్నారు. మీ చంకలో ఉండే ఉపేందర్ రెడ్డి అల్లుడు సృజన్. కేటిఆర్ నోటికి వచ్చినట్లు మాట్లాడవద్దు. చిత్తశుద్ధి ఉంటే.. కేటిఆర్ నా ఛాలెంజ్. నిరూపించిన గంటలో నేను రాజీనామా చేస్తా. కెటిఆర్ మిడిమిడి జ్ఞానంతో సీఎం,మంత్రులు, ప్రభుత్వాన్ని విమర్శించడం మానుకోవాలి.

మిషన్ భగీరథతో 34 వేలకోట్లను కొల్లగొట్టింది బీఆర్ఎస్ ప్రభుత్వం. కేటిఆర్.. సిద్ధంగా ఉండు.. తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది. ప్రతి పక్షంగా ఆధారాలతో మాట్లాడాలి.తప్పుంటే ప్రశ్నించాలి. పదేళ్లు అబద్దాలతో మోసం చేశారు. నేను రాజకీయాలకు రాక ముందే కాంట్రాక్టర్ ను.నేను ఎవరికి భయపడను. నా పనులపై మాట్లాడటాని కి ఎప్పుడైనా సిద్ధం. ప్రభుత్వం ఓపెన్ టెండర్లు పిలిచింది. క్వాలిఫై కంపెనీలకు ప్రభుత్వం టెండర్లు ఇచ్చింది. దీనిలో దాపరికం ఏమీ లేదు.


**Printed and Published MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy,Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.Damodhar Reddy. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733



ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ మున్సిపల్ చైర్మన్ జి.వేణుగోపాల్, కాపు సంఘం నేతలు

## ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డికు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్



**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 21 (నమస్తే ఉదయం):** గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ సురేష్ నాయక్, కేటిదొడ్డి మండల నాయకులు పూజారీ తండా నర్సింహులు నాయక్, తదితరులు గజమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి కు నోటు పుస్తకాలు అందజేశారు.



మహిళలకు చీరలు చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

## మహిళలకు చీరల పంపిణీ చేసిన ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 21(నమస్తే ఉదయం):** గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి జన్మదిన సందర్భంగా శనివారం గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్కెట్ యార్డు చైర్మన్ కురువ హనుమంతు, వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చేత కేక్ కటింగ్ నిర్వహించి, ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే జన్మదిన కానుకగా ఎమ్మెల్యే చేతుల మీదుగా మహిళలకు చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు మార్కెట్ డైరెక్టర్స్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గట్టులో ఘనంగా ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**గద్వాల్,సెప్టెంబర్ 21(నమస్తే ఉదయం):** గద్వాల(గట్టు) జిల్లాలోని గట్టు మండల కేంద్రంలో అంగన్వాడి సెంటర్ లో గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా కేకు కట్ చేశారు. అనంతరం అంగన్వాడి కేంద్రంలో గాజుల సంతోష్ ఆధ్వర్యంలో పలకలు, పండ్లు పంపిణీ చేశారు. గట్టు మండల కేంద్రంలో 6 అంగన్వాడీ సెంటర్లకు 150 మంది పిల్లలకు పలకల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పిఎసిఎస్ చైర్మన్ క్యామా



ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేస్తున్న నాయకులు

వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ మోహన్ గౌడ్ మాట్లాడుతూ... గద్వాల అభివృద్ధి కొరకు నిరంతరం శ్రమిస్తున్న నాయకుడు గద్వాల ఎమ్మెల్యే అన్నారు. విద్యా,వైద్యం వ్యవసాయ రంగాలలో గద్వాల అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్నారని, రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే సారథ్యంలో గద్వాల మరింత అభివృద్ధి చెందాలని మరిన్ని పదవులను అధిరోహించాలని కోరుతూ గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ బజారి, నాయకులు గాజుల సంతోష్ ,రాజు గౌడ, పుగ్యాల తిమ్మప్ప, ఇటికీ ఆంజనేయులు, గోరంట్ల గోవిందు అమరేష్ గౌడ, పెట్రోల్ నాగయ్య స్వామి సిద్దయ్యల ఈరన్న,వీరారెడ్డి, సుదర్శన్ రెడ్డి ,గంజి వీరారెడ్డి, దిడ్డి గాడి వెంకటేష్,కంగారు తిమ్మప్ప మిలిట్రి లక్ష్మన్న బుజ్జయ్య నాయుడు, చిట్టయ్య, పూగ్యాల పరుశురాముడు, కారంపూడి భీమన్న, వెంకటన్న, జయన్న, హరిజన కర్రెప్ప, పూగ్యల వీరేష్,పూగ్యల నర్సింలు, సిద్దయ్యల ముని గువ్వల నరసింహులు కురువ లక్ష్మన్న, గద్దగుండు తిమ్మప్ప, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.





గణేష్ ఉత్సవాలు సంపూర్ణంగా నిర్వహించిన సందర్భంగా వివిధ శాఖల అధికారులను సన్మానిస్తున్న ఉత్సవ సమితి నిధులు, జలమండలి డీజీఎం జోహార్‌ను సన్మానిస్తున్న ఉత్సవ కమిటీ నాయకులు

# గణేష్ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుపుకునే స్ఫూర్తిదాయకంగా నిలిచారు: డిప్యూటీ కమిషనర్ రవికుమార్

## సమిష్టి కృషితో ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించారు: డిసిపి చింతమనేని శ్రీనివాస్

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 21(నమస్తే ఉదయం):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో గణేష్ ఉత్సవాలు శాంతి యుతంగా భక్తిశ్రద్ధలతో ముగించిన సందర్భంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులను సన్మానించారు. శనివారం డైరీ ఫారం చౌరస్తా అయితే ఫంక్షన్ హాల్ రాజేంద్రనగర్ అసెంబ్లీ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జనం విజయవంతం జరుపుకొని అధికారులను సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. అందుకు అధికారులకు సన్మాన కార్యక్రమం అధికారులతో ఉత్సవ కమిటీ సభ్యులను సన్మానం చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డి సి పిచింతమనేని శ్రీనివాస్, సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కే రవికుమార్, సైబరాబాద్ గణేష్ ఉత్సవ కన్వీనర్ బద్దం మహి పాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ రవికుమార్ మాట్లాడుతూ... హైందవులు ఎంతో భక్తితో సాంప్రదాయ బద్ధంగా జరుపుకునే గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా రాజేంద్రనగర్లో నిర్వహించుకున్నారని ఈ ఉత్సవాలు నగరంలోని ఇతర ప్రాంతాలకు స్ఫూర్తిదాయకమన్నారు, డిసిపి చింతమనేని శ్రీనివాస్ మాట్లాడుతూ... ఉత్సవాలు సమిష్టిగా నిర్వహించడం వల్లే ప్రశాంతంగా ఎప్పటికప్పుడు ఏర్పాట్లను సమీక్షించుకొని ప్రశాంతంగా నిర్వహించుకోవడం ఎంతో సంతోషకరమన్నారు, రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ వై శ్రీధర్ మాట్లాడుతూ... సర్కిల్ పరిధిలో వివిధ ప్రాంతాలలో నెలకొల్పిన గణేష్ మండపాల నిర్వాహకులు, వివిధ శాఖల అధికారుల సమన్వయంతో మనిషి ఉత్సవాలు శాంతి యుతంగా భక్తిశ్రద్ధలతో జరుపు కున్నామన్నారు.

జాయింట్ కన్వీనర్ బొక్కా బాల్ రెడ్డి, చేవెళ్ళ పార్లమెంట్ కన్వీనర్ మల్లా రెడ్డి రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ పి మల్లేష్ యాదవ్, ఏసిపి శ్రీనివాస్, ట్రాఫిక్ ఏసిపి బాలాజీ, ఇన్స్పెక్టర్లు కాస్ట్రో, నరేందర్, వెంకట్రామిరెడ్డి, రోడ్లు భవనాల శాఖ డి ఈ పూనమ్, జలమండలి డిజిఎం జోహార్, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు డి.సత్యనారాయణ,రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు జి.బాబురావు, అత్తాపూర్ అధ్యక్షుడు శాబాద విజయ్ కుమార్, ఎన్ జగన్, గిరిజన మోర్చా అధ్యక్షుడు ప్రకాష్, ఈ వేణు గోపాల్, రఘుమా రెడ్డి, పవన్ రాజ్, జంగయ్య, స్వామి,పెంటయ్య, డి యాదగిరి,వై గోపాల్. భాస్కర్ యాదవ్ లక్ష్మి నారాయణ. శశి. అరుణ్. కిరణ్. రమాదేవి. టి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.





పార్టీ నాయకులు,అభిమానుల మధ్య జన్మదిన కేక్ కట్ చేస్తున్న కృష్ణమోహన్ రెడ్డి,గజమాలతో ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి, జ్యోతి దంపతులను సన్మానిస్తున్న పార్టీ నాయకులు కార్యకర్తలు

# ఘనంగా గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

### - ప్రజల మనిషి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

### - ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా అన్నదానాలు, సామాజిక సేవా కార్యక్రమాలలో మునిగి తేలిన కార్యకర్తలు

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 21(నమస్తే ఉదయం):** రాజకీయాల్లో నికార్సైన నాయకుడు, ప్రజా నాయకుడు, నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అని ఆయన అభి మానులు, కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. శనివారం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను గద్వాల నియోజక వర్గంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కార్యకర్తలు పెద్ద ఎత్తున బాణసంచ కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, ప్రముఖులు, కులసంఘాలు, పార్టీ కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో ఎమ్మెల్యే పుట్టిన రోజు సందర్భంగా ఎమ్మెల్యే కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి బండ్ల జ్యోతి దంపతులను అభిమానులు గజమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... అభివృద్ధే ధ్యేయంగా ముందుకు కొనసాగుతున్న ప్రజల మనిషి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అని కొనియాడారు. అదే విధంగా ఎమ్మెల్యే పుట్టిన రోజును పురస్కరించుకుని జిల్లాలోని వివిధ శాఖల అధికారులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి, పుష్ప గుచ్ఛం అందజేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే పుట్టిన రోజు సందర్భంగా కార్యకర్తలు పలు సేవా



శివాలయంలో అభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి, జ్యోతి దంపతులు

కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలో పేదలకు ఆకలితీర్చేందుకు ఏర్పాటు చేసిన రూ.5 భోజనం క్యాంటీన్ ను గద్వాల ఎమ్మెల్యే సందర్శించారు. వికలాంగులకు మూడు చక్రాల సైకిల్ లకు ఎలక్ట్రికల్ ఛార్జింగ్ పాయింట్‌ని ఉచితంగా వికలాంగుల సౌకర్యం కోసం ఆయన ఏర్పాటు చేశారు. జిల్లా ప్రభుత్వ ఆసు పత్రిలో రోగుల బంధువులకు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని బాలసదన్‌లో అనాథ పిల్లలకు భోజనం ఏర్పాటు స్థానిక నాయకులు నిర్వహించారు. ఎమ్మెల్యే కు పలువురు కూలర్ లు, ఫ్యాన్ లు,నోటు పుస్తకాలు ఆయనకు అందించడంతో వాటిని సంక్షేమ హస్టల్స్ కు వితరణ చేశారు.

**ధరూర్‌లో....**

గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి జన్మదిన సందర్భంగా శనివారం ధరూర్ మండల బికేఎంఆర్ సైన్యం ఆధ్వర్యంలో



ఎయిర్ గన్ పేల్చి జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

కేజీబివి పాఠశాల , బీసి హస్టల్ విద్యార్థులకు గ్రీజర్ వాటర్, ఇన్వర్టర్స్ చేతుల మీదుగా వితరణ చేశారు. అంతకు ముందు ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డికు శుభాకాంక్షలు తెలియజేశారు.

# జిల్లాల వారీగా ఎస్సీ వర్గీకరణ చేపట్టాలి

### - డాక్టర్ పిడమర్తి రవి

**శంషాబాద్ సెప్టెంబర్ 21(నమస్తే ఉదయం):** తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ జిల్లాల వారిగ చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మాదిగల మేలు కొలుపు యాత్రలో భాగంగా మూడవరోజు శనివారం యాత్ర శంషాబాద్ చేరుకున్నది. పట్టణంలోని డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పిడమర్తి రవి పూల మాల వేశారు. అనంతరం మాదిగ జేఏసీ రంగారెడ్డి జిల్లా నాయకుడు గుంటి ప్రవీణ్ కుమార్ (మిట్టు) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పిడమర్తి రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఉమ్మడి 10 జిల్లాలలో మాదిగల జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. మహబూబ్నగర్ ఉమ్మడి జిల్లాల్లో మాదిగలకు 14% రిజర్వేషన్ కల్పించాలని అన్నారు. ఎస్సీ వర్గీకరణ తెలంగాణ రాష్ట్రంలో అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కమిటీ వేయడం హర్షనీయం అని



పేర్కొన్నారు. ఈ కమిటీ మాదిగ జనాభా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని ఎస్సీ వర్గీకరణ కమిటీ విజ్ఞప్తి చేశారు. మాదిగల మేలుకొలుపు యాత్రలో భాగంగా గద్వాల్ జిల్లాలలో యాత్ర ఉంటుందని అన్నారు. 30 సంవత్సరాల క్రితం పెట్టిన ఈ ఏడు శాతం డిమాండు ఇప్పుడు అమలు చేస్తే మాదిగలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని పెరిగిన జనాభాకు అనుగుణంగా వర్గీకరణ చేయాలని జిల్లాలవారీగా వర్గీకరణ చేపట్టే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు అన్ని జిల్లాల కేంద్రంలో మాదిగల మేలుకొలుపు యాత్ర ఉంటుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో, జీపి పాల్సన్,యండి మహ్మద్ నజీరుద్దీన్,మత్క రామేష్,శ్రీనివాస్, మధు,ప్రశాంత్,దేవదాస్, దళిత దండు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్రమళ్ళ మొగులయ్య,మాదిగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బొల్లికొండ వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.